"అసలేం జరిగిందో చెప్పమ్మా!!" అన్నాడు హరిశ్రీ ఎదురుగా నిలబడ్డ కూతురు కవితను చూస్తూ హరిశ్రీ సినిమా రచయిత. చాలా హిట్ పిక్చర్స్‌కి హరిశ్రీ కథ, మాటలూ రాసాడు.

"ఏమో నాన్నా! ఈ వేళ ప్రాక్టికల్స్ వున్నాయని ఓ గంట ముందు కాలేజీకి వెళ్లాను. లాబ్‌లో ఎవరూ లేరు. నా సీట్లో అలా కళ్లు మూసుకుని కూర్చున్నాను. నా మెడ మీద ఏదో పాకుతున్నట్టు అనిపిస్తే కళ్లు తెరిచి చూసాను. అప్పటికే... ఈయన..." కవిత తన పక్కనే వున్న వెంకటేశ్వర్రావుని చూపిస్తూ ఆగిపోయింది.

వెంకటేశ్వర్రావు వెకిలిగా నవ్వుతున్నాడు.

"ఏం చేసాడు చెప్పు" దాదాపు అరిచాడు హరిశ్రీ.

"వెనక నించి వచ్చి ఈ పసుపు తాడుతో నా మెళ్లో మూడు ముళ్లూ వేసేసారు నాన్నా!!"

ఒక్కసారిగా వెళ్లి వెంకటేశ్వర్రావ్ చొక్కా పట్టుకున్నాడు హరిశ్రీ. "ఒరేయ్! నిన్ను... నిన్ను..." పూనకం వచ్చినవాడులా ఊగిపోతు న్నాడు హరిశ్రీ.

"ఏం చెయ్యలేరు! ఆవేశపడకండి మాంగారూ! కూర్చోండి చెప్తా! మొన్న విడుదలైన 'పసుపుపగ్గం' సినిమా కథ, మాటలూ మీరే రాసారా?"

"అవును! అయితే..."

"అచ్చం సినిమా హీరోలాగే చేసాను సార్! దాంట్లో హీరోయిన్‌కి చాలా తలపొగరు. ఎంతగా హీరో ప్రేమించినా ఆమె ప్రేమించదు కదూ?"

"అవును!"

"అప్పుడు హీరో ఏం చేసాడు?"

వెంకటేశ్వర్రావ్ ప్రశ్నకి ఆలోచనలోపడ్డాడు హరిశ్రీ.

'...అవును ఆ హీరో ఏం చేసాడు?? ఆ వెధవని ఆ సినిమా కథ తనకు గుర్తుండి చచ్చేనా?? దాన్తర వాత మళ్లీ అరడజను చిత్రాలకు కథలు తయారుచేసాడతను! ఎవడు ఎల్లాంటి కథకి ఆర్డరిస్తే అల్లాంటి

## ఇదో పెళ్లి కథ

కథను సప్లై చెయ్యడమే తన పని!! ఆ పనికిమాలిన కథల్ని పారాయణం చేస్తూ కూర్చుంటావా?... అయినా వీడెవడు? నా కథల మీద నన్నే ప్రశ్నలు వేస్తు న్నాడు?...'

"ఒరేయ్! నిన్ను పొడిచేస్తా!! అసలు విషయం చెప్పరా!"

"ఏరా' అన్నా పర్వాలేదు. పెద్ద వారు, పైగా మాంగారు! చెప్తా వినండి. ఆ హీరోయిన్ నిద్రపోతుంటే హీరో పసుపు కొమ్ము కట్టేసి నలుగుర్లోను తన భార్యగా నిరూపించి ఇంటికి పోయి అడ్డమైన చాకిరీ చేయించుకోలేదు?"

"అవునేమో? అయితే..."

"అలాగే నేనూ మీ అమ్మాయిని ప్రేమించాను. పదిసార్లు అడిగాను. వంద సార్లు బతిమాలాను. వెయ్యిసార్లు... పోనీండి... నన్ను ప్రేమించడానికి మీ పిల్ల ఒప్పుకోలేదు. అందుకే మీ పిల్ల నిద్ర పోతుంటే పసుపు తాడు కట్టేసా? మాంగారూ! కవిత ఇప్పుడు నా పెళ్లాం. మమ్మల్ని ఆశీర్వదించండి!"

హరిశ్రీకి ఒళ్లు తెలియని కోపం వచ్చింది.

"ఒరే దౌర్భాగ్యుడా! మా అమ్మాయ్ నిద్రపోతుంటే తాళి కడతావా? అది పెళ్లా? అది నీ పెళ్లామా? ఒరేయ్ పిచ్చి వెధవా! మళ్లీ మా అమ్మాయి కేసి కన్నెత్తి చూసావో నీ పేగులు ఉతికి ఆరేస్తా. కవితా! పసుపుతాడు తీసి అవతల పడేయ్!"

వెంకటేశ్వర్రావ్ సంతోషంగా అన్నాడు. "అచ్చం హీరోయిన్ తండ్రి లాగే అరిచారు సార్. అవే డైలాగులు. అదే యాక్షన్. ఆహా! మాటయాభై ఒకటో సారి ఆ సినిమా చూసినట్టుంది సార్ నాకు"

"ఛీ! ఛీ!! నోర్ముయ్ స్కౌండ్రల్!! అమ్మాయ్ కాలేజీ కెళ్లి నిద్రపోవడ మేమిటే నీ దరిద్రం కాల్చా! ఇంకా అలా బొమ్మలా నిలబడతావేం ఆ తాడు తీసి వాడి మొహాన్న కొట్టవేం??"

కవిత కళ్ల నీళ్లు తుడుచుకుంది.

"నాన్నా! నీకో నీతి, నీ ప్రేక్షకులకు ఒక నీతినా? నువ్వే చెప్పావుగా నిప్పు తెలిసి ముట్టుకున్నా, తెలియక ముట్టు కున్నా కాల్తుందని. తాళి తెలిసి కట్టించు కున్నా, తెలియక కట్టించుకున్నా తాళే నని, అది విడదీయలేని బంధమని."



"నా మాటలు నాకే అప్పగిస్తున్నావుటే. నిన్ను నరికి పోగులు పెడతాను."

"మీరు నన్నేం చేసినా నాది ఒకటే మాట నాన్నా. నా మొగుడు వాడే!" స్థిరంగా అంది కవిత మెళ్లో పసుపు తాళ్లే కళ్లకద్దుకుంటూ. హరిశ్రీకి



## అంటు రోగం

ఒక హోటల్‌లో ఒక మూల కొందరు వ్యక్తులు సాహిత్య చర్చ చేస్తున్నారు. ఆ అభిలాష వున్నవారు అక్కడ చేరసాగారు. అది చూసిన ఆ హోటల్ ప్రొప్రైటర్ ఒక సర్వరును పిలిచి మరో ప్రక్కన వున్న 'అంటు రోగులు లోనికి రాకూడదు' అన్న బోర్డును అక్కడ తగిలించమన్నాడు.

—ఎన్. అలివేలు మంగాదేవి,


అతి త్వరలో ప్రారంభం
అతి త్వరలో ప్రారంభం
అతి త్వరలో ప్రా
అతి త్వర
అతి
నామిని
సుబ్రహ్మణ్యం నాయుడు
"మునికన్నడి సేద్యం"



ఏడుపొస్తోంది. ఏదో డబ్బు కోసం, పేరుకోసం, అర్థం పర్థం లేని కథల్ని తయారుచేసి అమ్ముకుని తాను బతుకుతుంటే ఆ కథల్ని నిజమనుకుంటున్న తన కూతురు నెత్తి మీద రూపాయి పెట్టే పది పైసలకి అమ్ముదామనుకున్నా వెల్లని ఈ దగుల్బాజీగాణ్ణి మొగుడంటుందా?

"ఒరేయ్ ఇది పెళ్లి కాదురా, పెటాకులు! నిద్దరోతున్న పిల్ల మెళ్లో ఆ పిల్ల ఇష్టా ఇష్టాల్తో నిమిత్తం లేకుండా ఓ పసుపు కొమ్ము కట్టేస్తే అది పెళ్లం అయిపోదురా! పెళ్లికూతురూ పెళ్లికొడుకూ ఒకర్నొకరు చూసుకోవాలి! నచ్చుకోవాలి!! పెద్దవాళ్లు అంగీకరించాలి! అగ్నిసాక్షిగా, వేద మంత్రాల సాక్షిగా అందరి సమక్షంలో..."

"హండ్సార్! భలే చమత్కారంగా మాట్లాడుతారు మీరు." చవటేశ్వర్రావు నవ్వాపుకోలేకపోతున్నాడు.

హరిశ్రీ కుర్చీని గాల్లో కెత్తాడు "ఏంట్రా! నేను జోక్స్ చెప్తున్నానా. నిన్ను ఇప్పుడే... ఇక్కడే..."

"ఇప్పటికా మాట పదిసార్లు అన్నారు. ఏమీ చెయ్యలేరు. కూర్చోండి. ఇప్పటికే మీ సినిమా చూసి కాలేజీలో నా ఫ్రెండ్స్ ఓ యాభై మంది పసుపుతాళ్లు జేబుల్లో వేసుకు తిరుగుతున్నారు."

"ఎందుకు"

"ఎందుకేమిటి? నచ్చిన పిల్ల దొరికితే తాళి కట్టేద్దామని"

హరిశ్రీ కుర్చీలో కూలబడి పోయాడు.

"కవితా! నీ నాన్న ఆశీర్వదించేలా లేదు. నీ మెళ్లో పసుపుతాడు కట్టిన నేను ముఖ్యమా! నీ తండ్రి ముఖ్యమో ఆలోచించుకో..." అన్నాడు చవటేశ్వర్రావు అచ్చం సినిమా ఫక్కీలో.

కవిత ఏడుస్తూ చవటేశ్వర్రావుతో బయటికి నడిచింది.

హరిశ్రీ జుట్టు పీక్కున్నాడు. కుర్చీలు విరగ్గొట్టాడు. కాగితాలు చించాడు. కట్టుకున్న గుడ్డలు చింపుకున్నాడు. 'లాభం లేదు! తను రాసిన 'పసుపు పగ్గం' సినిమా చూసి ఇలా ఎంత మంది అర్థంలేని సెంటి 'మెంటల్' ఊబిలో దిగబడిపోతారో! దీనికి సమాధానంగా మరో కథ రాయాలి, సినిమా తీయించాలి.'

ఫోన్ అందుకున్నాడు హరిశ్రీ.

"హల్లో ప్రొడ్యూసర్ నిర్భయం గారేనా?"

"........"

"మంచి కథ వుంది సార్! మీకే-విన్పించాలి. ప్రత్యేకంగా తయారు చేశాను. ఎప్పుడు రమ్మంటారు?"

"........"

"ఇప్పుడేనా? అయ్యో ఎంత మాట!

బులుసు వేంకటేశ్వర్లు

అక్కర్లేదు సార్! నా కారులో వస్తా."

కారులో వెళుతూనే కథ అల్లేశాడు హరిశ్రీ.

'...హీరోయిన్ ఒంటి మీద స్పృహ (బట్టలు కాదు) లేకుండా పడి వున్న సమయంలో ఒకడు (?) వచ్చి పసుపు కొమ్ము కట్టేస్తాడు. పథ్యం పుచ్చుకున్నాక, ఆమె తన మెళ్లో పసుపు తాడు చూసుకుంటుంది. 'అహ్హహ్హా! నేనే నీ మొగుణ్ణి" అని ఆ తాడు కట్టిన వాడు వస్తాడు. ఆమె వాణ్ణి అరెస్టు చేయిస్తుంది. వాడు జైలు నుంచి పారి పోయొచ్చి యువజన సంఘం పెట్టి ఊళ్లో 'విప్లవం! విప్లవం' అని గావు కేక లేసి మంచి పేరు (?) తెచ్చేసు కుంటూ వుంటాడు. హీరోయిన్ కూడా వాడికి పోటీగా సంఘసేవ (?) చేస్తూ వుంటుంది. హీరో ఓసారి హీరోయిన్ను 'కాపురం చేద్దాం రమ్మని' బలాత్కారం (?) చేస్తూ వుంటాడు. సరిగ్గా అదే సమయానికి హీరోయిన్ బావ అమెరికా (?) నుంచి వచ్చి ఈ దుష్ట హీరోని చిత్తుగా తన్నేస్తాడు. ఈ లోపున కోర్టు తీర్పు కూడా వస్తుంది హీరోయిన్ పెళ్ళి రద్దు చేస్తూ...'

హరిశ్రీ చెప్పిన కథ ప్రొడ్యూసర్‌కి బాగా నచ్చింది. మాటలు కూడా హరిశ్రీ చేతే రాయించాడు. సినిమా పేరు 'ఇది పెళ్ళా పెటాకులా'.

చిత్రం పూర్తయి విడుదల అయ్యే సరికి ఆరేడు నెలలు పట్టింది. విడుదల అయిన నాటి నుంచి రికార్డులు బద్దలు కొట్టేస్తోంది.

చవటేశ్వర్రావు — కవితని తీసుకుని. మళ్లీ హరిశ్రీ దగ్గరికి వచ్చాడు.


"మీరు రాసిన 'ఇది పెళ్ళా పెటాకులా' చూశాను సార్. మీరు చెప్పింది రైటే. ఇప్పుడు ఆలోచిస్తుంటే మా పెళ్లి పెళ్లి కాదనిపిస్తోంది. ఇదిగో సార్ మీ అమ్మాయ్ జాగ్రత్తగా చూస్కోండి. వస్తా!!" చవటేశ్వర్రావ్ వెళ్లిపోయాడు.

కవితకిప్పుడు అయిదో నెల గర్భం.

హరిశ్రీ... పాపం... కాగితాలు... కలాలూ... అన్నీ... వీధిలోకి విసిరేస్తున్నాడు.

ఏం? ఇంక కథలు రాయడా??

రంభం
...లో ప్రారంభం
...త్వరలో ప్రారంభం
అతి త్వరలో ప్రారంభం



## రౌడీతనం

"నీ చిన్నప్పుడు తాతయ్య నిన్ను కొట్టేవాడేనా?" చంద్రం తండ్రిని అడిగాడు.

"కొట్టటమా! డొక్క చీరేసేవాడు."

"తాతయ్య తండ్రి తాతయ్యను కొట్టేవాడేనా?"

"ఆ కొట్టేవాడే."

"మన వంశంలో ఈ 'రౌడీతనం' తప్పదన్న మాట!" చంద్రం నిట్టూర్చాడు.

—బద్దిగం పాండురంగారెడ్డి,

